పరకాల : బతుకమ్మ ఆడుతున్న పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ

న్యూశాయంపేట : భద్రకాళీ బండ్‌పై బతుకమ్మ ఆడుతున్న దుర్గాదేవికాలనీ, శ్రీసాయినగర్‌కాలనీ మహిళలు

భీమదేవరపల్లి : ముల్కనూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హనుమకొండ చౌరస్తా : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి

ఘనంగా సద్దుల సంబురం

- ఊరూరా, వాడవాడలా పూల జాతర
- బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు
- చెరువులు, ఆటస్థలాల వద్ద ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగిన బతుకమ్మ పండుగ తొమ్మిదో రోజు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిసింది. జిల్లా వ్యాప్తంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. చిన్నా పెద్దా తేడా లేకుండా సాయంత్రం బతుకమ్మలతో చెరువుల వద్దకు వెళ్లి ఆడిపాడారు. సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా హనుమకొండ నగరంలోని పద్మాక్షి కాలనీలో ఆట స్థలం బతుకమ్మలతో నిండిపోయింది. సీపీ అంబర్ కిశోర్‌ఝా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నగరంలోని జెమిని థియేటర్ ఎదురుగా ఉన్న పోతన నగర్‌లో రంగంపేట, కాకతీయ టాకీస్,పోతన నగర్, మట్టెవాడ, పాపయ్యపేట చమన్ , రామన్నపేట ప్రాంతాల నుంచి మహిళలు వచ్చి బతుకమ్మ ఆడారు. జెమిని టాకీస్ వద్ద వేసిన వేదిక నుంచి సంస్కార భారతి ప్రతినిధులు వారికి స్వాగతం పలికారు. డాక్టర్ బందెల మోహన్ రావు, రత్నం సతీశ్‌షా పాల్గొన్నారు. కాగా, పోతన రోడ్‌లో సద్దుల బతుకమ్మ జరుగతున్న తరుణంలో పాపయ్యపేట చమన్ నుంచే ట్రాఫిక్‌ను మళ్లించారు. అలాగే, హంటర్‌రోడ్‌లోని భద్రకాళి బండ్‌పై దుర్గాదేవికాలనీ, శ్రీసాయినగర్‌కాలనీవాసులు బతుకమ్మలతో తరలివచ్చి ఆడిపాడారు. జిల్లాలో పలు చోట్ల సాయంత్రం వర్షం కురిసినా తర్వాత ఆగిపోవడంతో మహిళలు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే, అన్ని గ్రామాల్లో కూడా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

పద్మాక్షి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వరంగల్ : పోతననగర్‌కు బతుకమ్మలతో వస్తున్న మహిళలు

శాయంపేట : బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న భక్తులు

కాజీపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నగరంలోని రెడ్డికాలనీలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు

హసన్‌పర్తి : జయగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కమలాపూర్ : ఉప్పల్ గ్రామంలో..

ధర్మసాగర్ : రిజర్వాయర్ వద్ద..

హనుమకొండలోని గోపాలపురం మారుతీకాలనీలో..

వేలేరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

దామెర : కోగిల్వాయిలో..

ఎల్కతుర్తి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఐనవోలు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఐనవోలు : మహాగౌరి దుర్గగా భ్రమరాంబికాదేవి

వరంగల్/హనుమకొండ/ హనుమకొండ చౌరస్తా/ ఐనవోలు, అక్టోబర్ 10 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. భద్రకాళీ ఆలయంలో ఎనిమిదో రోజు గురువారం అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి పూజలు చేశారు. భద్రకాళీ జన్మోత్సవం సందర్భంగా విశేష అభిషేకార్చనలు, జప హోమాలు చేశారు. అలాగే, పద్మాక్షికాలనీలోని హనుమద్గిరి పద్మాక్షి అమ్మవారు కాళికా మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు-సరోజిని దంపతులు పూజలు నిర్వహించారు. వేయిస్తంభాలగుడిలో రుద్రేశ్వరీదేవిని దుర్గాదేవిగా అలంకరించి పూజించారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, హంపి విరూపాక్ష సంస్థాన ప్రవచకులు గోవిందానందస్వామి ఆలయాన్ని సందర్శించగా ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ స్వాగతం పలికారు. ఐనవోలులో భ్రమరాంబికాదేవి మహాగౌరీ దుర్గ అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గామాత ఆశీస్సులు ఉండాలి : మంత్రి పొన్నం

పూజలు చేస్తున్న పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి, అక్టోబర్ 10 : దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాతకు మంత్రి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు సంతాజీ, అశోక్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

శ్వేతార్కలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పూజలు

కాజీపేట, అక్టోబర్ 10 : పట్టణంలోని శ్వేతార్క మూల గణపతి దేవాలయాన్ని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఆయనకు స్వామి శేషా వస్త్రాలు, చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు.

అమ్మవారిని దర్శించుకున్న నాగేంద్రుడు

సిద్ధేశ్వరాలయంలోకి వచ్చిన నాగేంద్రుడు

హనుమకొండ, అక్టోబర్ 10 : హనుమకొండ చారిత్రక సిద్ధేశ్వరాలయంలో శ్రీదేవినవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజు గురువారం అమ్మవారికి ఆలయ అర్చకులు సిద్ధేశుని సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి దుర్గాష్టమి రోజు నాగేంద్రుడు అమ్మవారిని దర్శించుకొని సాష్టాంగ నమస్కారం చేసినట్లు అర్చకులు తెలిపారు.

ఆకట్టుకున్న మార్వాడీ మహిళల దాండియా

దాండియా ఆడుతున్న మార్వాడీ మహిళలు

వరంగల్, అక్టోబర్ 10 : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మార్వాడీల దాండి యా ఆకట్టుకుంది. గురువారం రాత్రి అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని నాగకన్య దేవాలయం ప్రాంగణంలో సిక్వాల్ బ్రాహ్మణ మార్వాడీ సమాజ్ ఆధ్వర్యం లో మహిళలు దాండియా ఆడారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, సిక్వాల్ బ్రాహ్మణ సమాజ్ అధ్యక్షుడు భగీరథ్ పాండే, రాజేశ్ ఉపాధ్యాయ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

శాయంపేట, అక్టోబర్ 10 : ట్రాఫిక్ పోలీసులు నిజాయితీ చాటుకున్నారు. రోడ్డుపై పడిపోయిన మొబైల్‌ను పోగొట్టుకున్న వారికి అప్పగించారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాంజనేయ స్వామి టెంపుల్ పాయింట్‌లో గట్లకానిపర్తికి చెందిన ట్రాఫిక్ పోలీసులు పోశాల కొండల్, అన్వేశ్‌కుమార్ గురువారం విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డుపై సెల్‌ఫోన్ పడి ఉండడాన్ని గమనించారు. ఫోన్‌ను తీసుకుని బాధితులకు సమాచారం అందించి, మొబైల్‌ను అప్పగించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, అక్టోబర్ 10 : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేటలోని రైతువేదికలో 23 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.8.50లక్షల విలువైన చెక్కులను గురువారం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో తోడ్పాటునిస్తుందన్నారు. అనంతరం మండలంలోని మైలారం, ప్రగతిసింగారం, గట్లకానిపర్తి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. మాందారిపేట పంచాయతీ ఎదురుగా ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, రవిపాల్ పాల్గొన్నారు. కాగా, శాయంపేటలో జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యే గండ్రకు వినతిపత్రం అందజేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి 5 గుంటల స్థలం కేటాయించాలని, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సలేంద్ర రవీంద్రాచారి, ప్రధాన కార్యదర్శి వినుకొండ సురేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షుడు వినుకొండ శంకరాచారి పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను ఆశీర్వదించిన మాజీ సీఎం కేసీఆర్

కేసీఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న కార్పొరేటర్ రంజిత్‌రావు

హనుమకొండ, అక్టోబర్ 10 : నగరంలోని 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావును బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వదించారు. తన 44వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం రంజిత్‌రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారు రంజిత్‌రావును ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పినట్లు కార్పొరేటర్ తెలిపారు.

గౌడన్నలకు 'కాటమయ్య' కిట్ల పంపిణీ

కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌడలకు కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 14మందికి జరిమానా

సుబేదారి, అక్టోబర్ 10 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 14మందికి రూ.19వేల జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరుగురికి కోర్టు జరిమానా విధించిందన్నారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా సీతారెడ్డి బాధ్యతల స్వీకరణ

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా సీతారెడ్డి హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీరించారు.

వేడుకల్లో అల్లర్లకు బిగితే రూ.50 వేల జరిమానా

కొండపర్తిలో కుల సంఘాల తీర్మానం

ఐనవోలు, అక్టోబర్ 10 : దసరా వేడుకల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే రూ.50 వేల జరిమానా విధిస్తామని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం తీర్మానం చేసుకున్నారు. ఎవరైనా వ్యక్తి అల్లర్లకు పాల్పడితే అతడి నుంచి జరిమానా వసూలు చేసే బాధ్యత ఆ కుల సంఘాలదేనని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని వ్యతిరేకించిన వారిపై చర్యలు తీసుకుంటామని తీర్మానంలో పేర్కొన్నారు.

కొత్త టీచర్లు రిపోర్టు చేయాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : జిల్లాలోని డీఎస్సీ-2024 నియామక పత్రాలు పొందిన 169 మంది అభ్యర్థులు విధిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 11లోగా రిపోర్టు చేయాలని డీఈవో వాసంతి కోరారు. విధిగా అందరూ హాజరు కావాలని సూచించారు.

వోపా ప్రతిభాపురస్కారాలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(వోపా) ఆధ్వర్యంలో హనుమకొండలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మజాతి ప్రముఖులను ఘనంగా సన్మానించారు. వోపా జిల్లా అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వోపా సలహాదారుడు చొల్లేటి కృష్ణమాచార్యులు, హనుమకొండ జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు, వయోవృద్ధుల ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ అనసూరి చంద్రమౌళి, తాడూరి బ్రహ్మయ్య, కట్టా రంగాచారి, పెందోట మధుసూదనాచార్యులు, నరసింహాచారి, మామునూరి కృష్ణారావు, తొగిటి రామేశ్వర్, ముత్తోజు రామలింగం దంపతులను సత్కరించారు.

ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులు పరిష్కరిస్తాం

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే


వీడియో కాన్ఫరెన్స్‌తో మాట్లాడుతున్న కమిషనర్

వరంగల్, అక్టోబర్ 10 : ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుపై గురువారం హైదరాబాద్ నుంచి సీడీఎంఏ వీపీ గౌతమ్‌తో కలిసి కమిషనర్లతో రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి వీసీలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో 215 స్వయం సహాయక గ్రూపులకు యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 42 పూర్తి చేసినట్లు వివరించారు. వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం 1,318 కాగా 409 యూనిట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబర్ చివరి నాటికి పూర్తి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. గ్రేటర్‌లో 80 వేలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సహకారంతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటామని వివరించారు. ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాదేకర్, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, టీపీఎస్‌లు అర్షాద్, శ్రీకాంత్, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా నిట్ వ్యవస్థాపక దినోత్సవం

జ్యోతిప్రజ్వలన చేస్తున్న శాస్త్రవేత్త రాజాబాబు, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి,

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(రీజనల్ ఇంజినీరింగ్ కాలేజ్) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని డీఆర్డీవోలో విశిష్ట శాస్త్రవేత్త, క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల డైరెక్టర్ జనరల్ రాజాబాబు ముఖ్యఅతిథిగా హాజరై నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సబుధితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'యుద్ధ సాంకేతికతలో కొత్త పోకడలు', ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడంలో, ముఖ్యంగా దేశరక్షణ రంగంలో ఆవిష్కరణల కీలక పాత్రను ఆయన వివరించారు. నిట్‌కు 1959లో అప్పటి ప్రధాని నెహ్రూ పునాది రాయి వేశారని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న 31 నిట్‌లలో పురాతనమైందన్నారు. వరంగల్ నిట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో అధ్యాపకులు, విద్యార్థుల ముఖ్యమైన సహకారాన్ని హైలైట్ చేశారు. వీడియో ప్రదర్శన ద్వారా సంస్థ విజయాలు ఉన్నత విద్య, పరిశోధనపై, దాని ప్రభావాన్ని ప్రదర్శించారు. క్యాంపస్ లైఫ్ సారాంశాన్ని సంగ్రహించే కాఫీ టేబుల్ పుస్తకాన్ని బాబు విడుదల చేశారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ ఆలుమ్నీ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు అవార్డు గ్రహీతల విజయాలను తెలియజేశారు. అనంతరం పీఆర్ మోహన్ అవార్డుల పంపిణీ, ఆస్మాన్ అవార్డు, ఫౌండేషన్ డే క్విజ్ బహుమతులు ప్రదానం చేశారు. పూర్వవిద్యార్థుల వ్యవహారాల అసోసియేటెడ్ డీన్ మహేశ్ అతడి బృందం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసింది.

కేయూలో రతన్‌టాటాకు నివాళి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : కేయూలోని హాస్టల్ ఆఫీసులో ఫార్మసీ డీన్ గాదె సమ్మయ్య, హాస్టల్ డైరెక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనమన్నారు.

బండా ప్రకాశ్ సంతాపం..

న్యూశాయంపేట : రతన్‌టాటా మరణం దేశానికి తీరని లోటు అని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తాను ఎదగడమే కాదు ఎంతో మందికి ఆదర్శప్రాయుడిగా నిలిచి, భారత సమాజం గర్వించే ప్రపంచ వ్యాపారవేత్తగా ఎదిగిన పద్మవిభూషణ్ రతన్ టాటా మరణంపై తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

22, 23న అండర్-15 రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : హనుమకొండలోని టీటీడీ కల్యాణమండపంలో ఈ నెల 22, 23న అండర్-15 రాష్ట్రస్థాయి చదరంగ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో తెలంగాణ చెస్ అసోసియేషన్ కోశాధికారి రవీందర్, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ చంద్రమౌళి శ్రీరామ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఇందులో గెలుపొందిన వారు నవంబర్‌లో తమిళనాడులో జరిగే జాతీయస్థాయిలో పాల్గొంటారని పేర్కొన్నారు. వివరాలకు 9059522986 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి

బతుకమ్మలకు స్టిక్కర్లు అంటించి వినూత్నంగా డిమాండ్

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బతుకమ్మలకు అంటించిన స్టిక్కర్లు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణనను చేపట్టాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లనురద్దు చేయాలని లేదా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించాలని బతుకమ్మలకు స్టికర్లు అంటించి డిమాండ్ చేశారు. జిల్లా జేఏసీ, పూలే యువజన సంఘం నాయకులు తాడిశెట్టి సుప్రజ, మధురకవి విజయశ్రీ, శ్రీలత, పర్శ నాగలక్ష్మి, పవిత్ర, జనానమ్మ తయారుచేసిన భారీ బతుకమ్మలను హనుమకొండలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసి ప్రదర్శన చేపట్టారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: 21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	పరకాల TG	xxxxxxxxxxxxx2860	గడల శ్రావణ్ కుమార్	159698.9	24-సెప్టెంబర్-24	40.3	38.25
2	పరకాల TG	xxxxxxxxxxxxx8878	బొల్లారపు రమేష్	138070.6	24-సెప్టెంబర్-24	29	28.35
3	భూపాలపల్లి C0890 TG	xxxxxxxxxxxxx4276	కోలా వినయ్	133742.3	24-సెప్టెంబర్-24	27.2	25.3
4	జనగాం WAR TG	xxxxxxxxxxxxx2136	స్వర్ణం రాజ్‌కుమార్	147997	22-జూన్-24	30	27

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565